క్లుప్తంగా

ప్రజల్లో జాతీయభావం పెంపొందించేందుకు కృషి



రిబ్బన్ కట్ చేస్తున్న మధుసూదన్

కోదాడ : ప్రజల్లో జాతీయభావం పెంపొందించేందుకు ఇండియన్ వెటరన్స్ ఆర్గనైజేషన్ (ఐవీఓ) కృషి చేస్తోందని ఆ ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గుండా మధుసూదన్ అన్నారు. కోదాడ పట్టణ పరిధిలోని రామిరెడ్డి పాలెం రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన వంద అడుగుల జాతీయ జెండా చుట్టూ చేపట్టిన సుందరీకరణ పనులకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. కాగా, గ్రీనరీ పనులకు పూర్తి సహకారం అందిస్తానని మోతె మండలానికి దేవబత్తిని రజనీకాంత్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో యూత్ వింగ్ వైస్ ప్రెసిడెంట్ ఎస్.ఎస్ రావు, పీఆర్ ఎస్.రమేష్, సామినేని రమేష్, కంటు నాగార్జున, వెంకన్న, రామారావు, ఉపేందర్, శ్రీలక్ష్మి, సంధ్య, నవీన్, లక్ష్మీనర్సయ్య, రామారావు తదితరులు పాల్గొన్నారు.

సంస్థకు ఉద్యోగులే ఆస్తి



ప్రశంసాపత్రాలు అందజేస్తున్న ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాసరావు

కోదాడ : సంస్థ మనుగడ ఉద్యోగుల ప్రతిభ మీదే ఆధారపడి ఉంటుందని సంస్థకు వారే నిజమైన ఆస్తి అని కోదాడ ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాసరావు అన్నారు. డిపో పరిధిలో ఎక్కువ ఆదాయాన్ని, ఎక్కువ కేఎంపీఎల్ సాధించిన కండక్టర్లు, డ్రైవర్లను శుక్రవారం డిపోలో జరిగిన కార్యక్రమంలో అభినందించి సన్మానించారు. అనంతరం ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో పి.నాగశ్రీ, రాజేష్, సూపరింటెండెంట్ నాగిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

మోదీ దిష్టిబొమ్మ దహనం



మోదీ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

గరిడేపల్లి : పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెంపును నిరసిస్తూ మండల పరిధిలోని వెలిదండ గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మ దహనం చేశారు. మలిదశ ఉద్యమకారుల జేఏసీ నాయకుడు మేకల నాగేశ్వరరావు, కాంగ్రెస్ మండల కార్యదర్శి కందుల వెంకటేశ్వర్లు, చెన్నగాని సాంబయ్య, ఆదూరి కోటయ్య, వీసాల వెంకటేశ్వర్లు, రామయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు చెనగాని వెంకన్న, జగన్, రఘు, నాగరాజు, చినస్వామి, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

క్రీడా రంగంలోనూ రాణించాలి



క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరుణ్‌కుమార్

హుజూర్‌నగర్‌రూరల్ : యువత చదువుతో పాటు క్రీడా రంగంలోనూ రాణించాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బూరుగడ్డలో వేణుగోపాలస్వామి తిరు కల్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో గూడెపు ఆదినారాయణ, శివలింగం, నర్సింహారావు, సతీష్, గోపి, నవీన్, గణేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే గ్రామాల అభివృద్ధి



సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ముస్కు శ్రీనివాసరెడ్డి

అనంతగిరి : కాంగ్రెస్ హయాంలోనే గ్రామాల అభివృద్ధి జరుగుతోందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అజ్మీరాతండాలో ఉపాధి హామీ నిధులు రూ.5 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి పానుగోటి అక్షయ్ తేజ, పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బాణోతు బాబు నాయక్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జొన్నలగడ్డ కోటేశ్వరరావు, కనగాల వీరయ్య, రమేష్, అజ్మీరా సాగర్, కాంతారావు,వెంకన్న పాల్గొన్నారు.

సభను జయప్రదం చేయాలి

మఠంపల్లి : అనంతగిరి మండలం శాంతినగర్‌లో ఈ నెల 12న జరిగే వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభను జయప్రదం చేయాలని సంఘం నాయకుడు ధనుంజయనాయుడు కోరారు. శుక్రవారం మఠంపల్లిలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి అమరారపు పున్నయ్య, రావుల సత్యం పాల్గొన్నారు.

జ్యోతిబా పూలేకు ఘన నివాళి

కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిబా పూలే జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే విగ్రహాలు, చిత్రపటాలకు నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ.. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన పూలేను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. – సాక్షి నెట్‌వర్క్



కోదాడ : మహాత్మా జ్యోతిబా పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు



నేరేడుచర్ల : మున్సిపల్ కార్యాలయంలో జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాల వేస్తున్న కమిషనర్ అశోక్‌రెడ్డి



హుజూర్‌నగర్ : మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న విద్యుత్ డీఈలు శ్రీనివాసులు, వెంకటకిష్టయ్య, తదితరులు



చిలుకూరు : తహసీల్దార్ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న అధికారులు, సిబ్బంది



హుజూర్‌నగర్‌రూరల్ : నివాళులర్పిస్తున్న ఇన్‌చార్జ్ ఎంపీడీఓ లావణ్య తదితరులు



మునగాల : తహసీల్దార్ కార్యాలయంలో..



గరిడేపల్లి : గడ్డిపల్లి ఆదర్శ పాఠశాలలో..



హుజూర్‌నగర్ : బీసీ భవన్‌లో..



మునగాల : పూలే చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న బీసీ విద్యార్థి సంఘం నాయకులు



కోదాడ : బాలుర పాఠశాల వద్ద..



నడిగూడెంలో పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

పాఠశాల అభివృద్ధికి కృషిచేస్తా



బాలానగర్ డీసీపీ కొల్లు సురేష్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

నడిగూడెం : తాను చదువుకున్న పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని హైదరాబాద్‌లోని బాలానగర్ డీసీపీ, తెల్లబల్లి గ్రామానికి చెందిన కొల్లు సురేష్ అన్నారు. శుక్రవారం తెల్లబల్లి గ్రామంలోని ఉన్నత పాఠశాలకు లక్ష రూపాయల విలువ గల పెయింట్స్‌ను ఆయన అందజేసి మాట్లాడారు. తాను ఈ స్థాయిలో ఉన్నానంటే తెల్లబల్లి ఉన్నత పాఠశాలలో చదువుకోవడమే కారణమన్నారు. గ్రామానికి చెందిన విద్యావంతులు, ఉద్యోగులు పాఠశాల అభివృద్ధికి సహకరించాలన్నారు. అనంతరం సురేష్‌ను పాఠశాల ఉపాధ్యాయులు సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు జి.పద్మావతి, ఉపాధ్యాయులు సామినేని శ్రీనివాసరావు, ఉమమహేశ్వరరావు, కె.శ్రీనివాసరావు, కత్తి సీతారామయ్య, వెంకటరమణ, సైదులు, శ్రీహరి, సరళ, యాదగిరి, విద్యార్థులు పాల్గొన్నారు.

గోదాము నిర్మాణానికి శంకుస్థాపన

నడిగూడెం : మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి అనుబంధంగా చేపట్టిన గోదాము నిర్మాణ పనులకు శుక్రవారం కోదాడ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ తిరుపతమ్మ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నడిగూడెం సహకార సంఘం అభివృద్ధికి కృషిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సరిత, సంఘం చైర్మన్ కొల్లు రామారావు, వైస్ చైర్మన్ రాములు, సీఈఓ కిరణ్‌కుమార్‌రెడ్డి, పాలకవర్గ సభ్యులు, రైతులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన

గరిడేపల్లి : మండలంలోని కీతవారిగూడెం గ్రామంలో వన్ నేషన్ వన్ ఎలక్షన్ మండల కన్వీనర్ అనంతుల గుర్వయ్యగౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం బీజేపీ నాయకులు గావ్ చలో, చలో బస్తీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ కేంద్ర పథకాలపై అవగాహన కల్పించారు. ఎరువులు, విత్తనాలు, యాంత్రీకరణ, మద్దతు ధర, కిసాన్ సమ్మాన్ నిధి, రుణాలు అందిస్తూ కేంద్రం వ్యవసాయ అభివృద్ధికి తోడ్పాటునందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కుక్కడపు వెంకటేశ్వర్లుగౌడ్, బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ నర్సింగ్ అంజయ్యగౌడ్, సీనియర్ నాయకులు నర్సింగ్ నాగసైదులు, పల్లె సిద్ధు, మేకపోతుల వీరప్రసాద్, కోల గోపి, రాజు, కృష్ణ, నరేష్ పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను ప్రజలకు వివరించాలి

పాలకవీడు : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించాలని బీజేపీ మండల అధ్యక్షుడు నరినాయక్ కార్యకర్తలకు సూచించారు. శుక్రవారం మండలంలోని మూసీ ఒడ్డుసింగారంలో నిర్వహించిన గావ్ చలో.. చలో బస్తీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మణ్‌నాయక్, విద్యాసాగర్, మధు, నగేష్, శ్రీను, రోహిత్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్ సవరణకు వ్యతిరేకంగా ముస్లింల నిరసన



నిరసన తెలుపుతున్న ముస్లింలు

మఠంపల్లి : వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలని మైనార్టీ సంఘం మండల అధ్యక్షుడు సయ్యద్ మహబ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా శుక్రవారం మండల కేంద్రంలోని మజీద్ ఏ జామియా ఆవరణలో ముస్లింలు ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 13న వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ వద్ద నిర్వహించనున్న నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మౌలానా అబ్దుల్ ఖాదిర్‌సాహెబ్, రహమాన్, మౌలానా, హఫీజ్, ఇమామ్, తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్పస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



నేరేడుచర్ల : అయ్యప్పస్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

నేరేడుచర్ల : పట్టణంలో నూతనంగా నిర్మించిన అయ్యప్ప ఆలయంలో శుక్రవారం అయ్యప్పస్వామి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొణతం కృష్ణారెడ్డి– సంధ్య దంపతుల ఆధ్వర్యంలో అయ్యప్పస్వామికి భక్తులు ప్రత్యేక పూజలు, పంచామృతాభిషేకం నిర్వహించారు. ఎస్ఐ రవీందర్‌నాయక్, కమిటీ సభ్యులు కొణతం చిన్న వెంకట్‌రెడ్డి, నాగండ్ల శ్రీధర్, దొంతిరెడ్డి వెంకటరమణారెడ్డి, ఉప్పల లక్ష్మారెడ్డి, సత్యనారా యణరెడ్డి, సురేష్, దుర్గారావు, శంకరాచారి, ప్రభాకర్‌రెడ్డి, కిశోర్, దుర్గాప్రసాద్, వీరారెడ్డి, కృష్ణారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, బాల సైదులు, గురుస్వాములు చెన్నపల్లి శ్రీనివాస్, ఐలా శ్రీనివాస్, భక్తులు ఉన్నారు.

అయ్యప్పస్వామి ఆలయంలో అన్నదానం

కోదాడరూరల్ : పట్టణంలో అయ్యప్పసామి పుట్టిన రోజు వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్పస్వామి ఆలయం వద్ద మణికంఠ భక్త బృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదానాన్ని మాజీ సర్పంచ్ ఏర్నేని వెంకటరత్నం బాబు ప్రారంభించారు. అదేవిధంగా మున్సిపల్ కార్యాలయం సమీపంలో మణికంఠ పూజా స్టోర్స్, అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో వేర్వేరుగా అన్నదానం చేశారు. బత్తినేని హనుమంతరావు, చల్లా రామ్మూర్తి, బొలిశెట్టి కృష్ణయ్య, రావెళ్ల కృష్ణారావు, శివప్రసాద్, నాగరాజు, పుల్ల య్య, కృష్ణ, నాగేందర్, భక్తులు ఉన్నారు.

బాటసారులకు మజ్జిగ పంపిణీ

నేరేడుచర్ల : అయ్యప్ప స్వామి ఉత్తరా నక్షత్రం సందర్భంగా శుక్రవారం నేరేడుచర్లలోని ప్రధాన కూడళ్లలో పాదచారులకు అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో అయ్యప్ప దీక్షా ప్రచార కమిటీ సభ్యులు, గురుస్వామి చిన్నపల్లి శ్రీను, కొణతం కృష్ణారెడ్డి, అయిల శ్రీను, చిట్యాల శ్రీను, గురుస్వాములు కొణతం కృష్ణారెడ్డి, మంగ తదితరులు ఉన్నారు.

వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో..

కోదాడ : అయ్యప్పస్వామి పుట్టిన రోజు సందర్భంగా శుక్రవారం పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్డు వద్ద కోదాడ వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో బాటసారులకు మజ్జిగ పంపిణీ చేశారు. వాసవీక్లబ్ అధ్యక్షుడు ఎస్ఎస్.రావు, కొత్తూరు పూర్ణచందర్‌రావు, శ్రీనివాసరావు, అర్వపల్లి శంకర్, నాగరాజు, భరత్‌కుమార్, సతీష్‌బాబు, శ్రీనివాసరావు, మాధవి పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

కోదాడరూరల్ : మండల పరిధిలోని కాపుగల్లులో ఇటీవల మృతి చెందిన గుండపునేని రంగయ్య, నల్లూరి అంజయ్య కుటుంబ సభ్యులను శుక్రవారం ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె వెంట నంబూరి సూర్యం, గుండపునేని నాగేశ్వరావు, సుధాకర్, లక్ష్మీనారాయణ, రామారావు, స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కోదాడరూరల్ : మండల పరిధిలోని కూచిపూడిలో విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగిస్తున్నందున శనివారం ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ రూరల్ ఏఈ ఎస్‌కె.సైదా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

మునగాల : మండలంలోని రేపాల విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో ఏజీఎల్ ఫీడర్ విద్యుత్ మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం ఆరుగంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు సబ్‌స్టేషన్ పరిధిలోని సీతానగరం, సీతానగరం తండాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ట్రాన్స్‌కో మండల ఏఈ వికాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

సన్నబియ్యంతో పేదల కడుపు నిండుతోంది

నేరేడుచర్ల : కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తున్న సన్నబియ్యంతో పేదలు కడుపు నిండా భోజనం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొణతం చిన వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నేరేడుచర్ల మున్సిపాలిటీలోని 13వ వార్డులో రేషన్‌కార్డు ద్వారా సన్న బియ్యం తీసుకున్న లబ్ధిదారుడి ఇంట్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు సహపంక్తి భోజనం చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల సందీప్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, నాయకులు పాండునాయక్, సైదులు, కత్తి శ్రీనివాస్‌రెడ్డి, కొణతం మంజుల, రమాదేవి, ఝాన్సీ, శంకరాచారి, శ్రీను తదితరులు ఉన్నారు.

బార్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక



ప్రమాణస్వీకారం చేస్తున్న అధ్యక్షుడు లక్ష్మీనారాయణరెడ్డి, కార్యవర్గ సభ్యులు

కోదాడరూరల్ : కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సీనియర్ న్యాయవాది చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి ఎన్నికయ్యారు. ఆయన బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నిక కావడం ఇది మూడోసారి. అధ్యక్ష పదవికి లక్ష్మీనారాయణరెడ్డి, నాళం రాజయ్య పోటీపడగా.. సీనియర్ న్యాయవాదుల సలహా మేరకు రాజయ్య పోటీ నుంచి తప్పుకున్నారు. దీంతో శుక్రవారం జరిగిన ఎన్నికల్లో పాల్గొన్న ఓటర్లందరూ లక్ష్మీనారాయణరెడ్డికే ఓటు వేయడంతో ఆయన గెలుపొందినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. అనంతరం ఎన్నికల అధికారి పాలేటి నాగేశ్వరరావు అధ్యక్షుడు లక్ష్మీనారాయణరెడ్డితో పాటు కార్యవర్గ సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు. ఉపాధ్యక్షుడిగా ఉయ్యాల నర్సయ్య, ప్రధాన కార్యదర్శిగా రామిశెట్టి రామకృష్ణ, జాయింట్ సెక్రటరీగా ఎండీ.నయీం, లైబ్రరీ సెక్రటరీగా షేక్.కరీముల్లా, ట్రెజరర్‌గా కోదూరు వెంకటేశ్వరరావు, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా బండారు రమేష్ బాబు, లేడీ రిప్రజెంటేటీవ్‌గా ధనలక్ష్మి, ఈసీ మెంబర్‌లుగా కృష్ణమూర్తి, వెంకటాచలం, వెంకటేశ్వర్లు, హుస్సేన్, నవీన్ కుమార్, మురళీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వారితో కూడా ప్రమాణ స్వీకారం చేయించి ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు ఎస్ఆర్‌కె మూర్తి, కెఎల్ఎన్ ప్రసాద్, సుధాకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

రైతు సమస్యలపై ఏఐకేఎస్ నిరంతర పోరాటం



హుజూర్‌నగర్ : ఏఐకేఎస్ జెండా ఆవిష్కరిస్తున్న జాతీయ కార్యవర్గ సభ్యుడు సూర్యనారాయణ

హుజూర్‌నగర్ : రైతుల సమస్యలపై ఆల్ ఇండియా కిసాన్ సభ (ఏఐకేఎస్) నిరంతరం పోరాటాలు చేస్తోందని సంఘ జాతీయ కార్యవర్గ సభ్యుడు కొప్పోజు సూర్యనారాయణ అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్‌లోని సీపీఐ కార్యాలయం వద్ద ఏఐకేఎస్ వ్యవస్థాపక దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జెండాను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. రైతుల సమస్యలపై చర్చించేందుకు ఏప్రిల్ 15, 16, 17 తేదీలలో తమిళనాడు రాష్ట్రంలోని నాగపట్నంలో జాతీయ మహా సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు గుండు వెంకటేశ్వర్లు, జక్కుల రమేష్, మామిడి నర్సయ్య, రైతులు జక్కుల శ్రీనివాస్, రమణ, నాగరాజు, వెంకటరెడ్డి, మంగయ్య పాల్గొన్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో..

పట్టణంలోని సీపీఎం కార్యాలయం వద్ద పార్టీ అఖిల భారత కిసాన్ సభ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఎగురవేశారు. తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి, నాయకులు ఆర్.వెంకన్న, దుగ్గి బ్రహ్మం, మురళి, వీరయ్య, వీరమల్లు, వీరస్వామి, వెంకటి, వేణు, శంబయ్య, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతు వ్యతిరేక చట్టాలను వెనక్కి తీసుకోవాలి

కోదాడ : రైతు వ్యతిరేక చట్టాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం నాయకులు కోరారు. శుక్రవారం కోదాడలో ఆల్ ఇండియా కిసాన్ సభ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జెండా ఆవిష్కరించి మాట్లాడారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. మేదరమెట్ల వెంకటేశ్వరరావు, ముత్యాలు, కొండయ్య, శేషయ్య, సైదులు, ప్రసాద్, వెంకన్నచారి పాల్గొన్నారు.

కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి

మునగాల : మండలంలోని జగన్నాథపురంలో శుక్రవారం ఆల్ ఇండియా కిసాన్ సభ (ఏఐకేఎస్‌స్) ఆవిర్భావ దినోత్సవాన్ని తెలంగాణ కౌలు రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు షేక్ సైదా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా షేక్ సైదా మాట్లాడుతూ.. కౌలు రైతులకు గుర్తింపుకార్డులు, రైతు భరోసా ఇవ్వాలని కోరారు. గ్రామ రైతు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు భూత మోహన్ బాబు, నీలారపు కొమరయ్య, రైతులు పాల్గొన్నారు.

పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి



బడిబాట నిర్వహిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

కోదాడ : తల్లిదండ్రులు తమ పిల్లలను కోదాడ బాలుర పాఠశాలలో చేర్పించాలని కోరుతూ ఆ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు శుక్రవారం పట్టణంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. పాఠశాలలో అర్హత ఉన్న ఉపాధ్యాయులు, విశాలమైన నూతన భవనాలతో పాటు క్రీడా మైదానం అందుబాటులో ఉందని తెలిపారు. విద్యార్థులకు ఉచిత నోటుబుక్స్, పాఠ్యపుస్తకాలతో పాటు ఉదయం రాగిజావ, మధ్యాహ్న భోజనం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మార్కండేయులు, బడుగుల సైదులు, ముస్లిం బజార్ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించాలి



హుజూర్‌నగర్‌రూరల్ : చిన్నారులకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్న సీడీపీఓ

హుజూర్‌నగర్‌రూరల్ : చిన్నారులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించేలా అవగాహన కల్పించాలని ఐసీడీఎస్ హుజూర్‌నగర్ ప్రాజెక్ట్ సీడీపీఓ వెంకటలక్ష్మి సూచించారు. శుక్రవారం మండలంలోని కరక్కాయలగూడెంలో నిర్వహించిన పోషణ పక్షోత్సవాల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన ఆహార పదార్థాలు, వ్యాక్సినేషన్ గురించి వివరించారు. ప్లాస్టిక్ వస్తువులు వాడకూడదని అన్నారు. అనంతరం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు తెలుగు భాషపై అవగాహన కల్పించారు. గ్రంథాలయానికి పెద్ద బాలశిక్ష పుస్తకం అందజేశారు. ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో వంటకాలపై అవగాహన

మునగాల : మండల కేంద్రంలోని నాల్గవ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్షంలో భాగంగా చిరుధాన్యాలతో ఆహార వంటకాలపై శుక్రవారం గర్భిణులు, బాలింతలకు అంగన్‌వాడీ టీచర్ గన్నవరపు సంధ్య అవగాహన కల్పించారు. ఆశా వర్కర్ కుందూరు అనిత, ఆయా కె.రేష్మ, గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

చిరు ధాన్యాల్లో పోషకాలు

హుజూర్‌నగర్ : చిరుధాన్యాల్లో ఎక్కువ పోషకాలు ఉంటాయని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సోమమ్మ అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన పోషణ పక్షోత్సవంలో ఆమె మాట్లాడారు. కేంద్రాల నిర్వాహకులు, గర్భిణులు, బాలింతలు, మహిళలు పాల్గొన్నారు.

పౌష్టికాహారం తీసుకోవాలి

చిలుకూరు : గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని సూపర్‌వైజర్ ఉపేంద్ర అన్నారు. శుక్రవారం బేతవోలులోపోషణ పక్షోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ తీశారు. అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎమ్‌లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

గాడి తప్పిన కాంగ్రెస్ పాలన

నేరేడుచర్ల : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన గాడి తప్పుతోందని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నర్సింహారెడ్డి అన్నారు. శుక్రవారం నేరేడుచర్లలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వరంగల్‌లో ఈనెల 27న జరగబోయే రజతోత్సవ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈనెల 14న హుజూర్‌నగర్‌లో సభ సన్నాహక సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం సభ వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు, డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, లకుమళ్ల జ్యోతి, చెన్నబోయిన సైదులు, చందమళ్ల జయబాబు, కొప్పుల సైదిరెడ్డి, వెంకట్‌రెడ్డి, చిత్తలూరు సైదులు, పోకబత్తిని రాజేష్, లచ్చిరెడ్డి, పిచ్చిరెడ్డి, రాములు, శ్రీను, రాపోలు నవీన్ ఉన్నారు.

జయప్రదం చేయాలి

హుజూర్‌నగర్ : బీఆర్ఎస్ రజతోత్సవ సభను జయప్రదం చేయాలని పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి కోరారు. శుక్రవారం హుజూర్‌నగర్‌లో ఆయన బీఆర్ఎస్ నాయకులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. అనంతరం రజతోత్సవ సభ పోస్టర్ ఆవిష్కరించారు. బీఆర్ఎస్ నాయకులు కొప్పుల సైదిరెడ్డి, అమర్‌గౌడ్, జక్కుల నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

గరిడేపల్లి : రజతోత్సవ సభకు పార్టీ కార్యకర్తలు తరలిరావాలని బీఆర్ఎస్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నర్సింహారెడ్డి కోరారు. శుక్రవారం స్థానికంగా నిర్వహించిన పార్టీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుగులోతు కృష్ణానాయక్, కొప్పుల సైదిరెడ్డి, కడియం వెంకట్‌రెడ్డి, కేఎల్ఎన్ రెడ్డి, వీరంరెడ్డి శంభిరెడ్డి, రామ్‌సైదులు, మాశెట్టి శ్రీహరి, మండవ నాగేశ్వరరావు, బొలిశెట్టి సుధీర్, కర్నాటి నాగిరెడ్డి, వెంకన్న పాల్గొన్నారు.